క్లుప్తంగా

యువత క్రీడల్లో రాణించాలి

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి
- డీపీఎల్ టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్: యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని దూసకల్ గ్రామంలో డీపీఎల్ (దూసకల్ ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభ కలిగిన యువకులు ఉన్నారన్నారు. వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, చందు యాదవ్, రాజేందర్‌రెడ్డి, యాదయ్య, శేఖర్, ఫయాజ్, సందీప్‌రెడ్డి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాన్ని ఆదుకోండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్



వినతి పత్రం అందజేస్తున్న శ్రీను నాయక్

షాద్‌నగర్: కుక్కల దాడిలో లేగదూడలు మృతి చెందిన బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, బాధిత రైతు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీను నాయక్ మాట్లాడుతూ కడియాలకుండ గ్రామంలో పుల్యానాయక్‌కు చెందిన నాలుగు లేగదూడలపై కుక్కలు దాడి చేయడంతో అవి మృత్యువాత పడ్డాయన్నారు. వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతుకు సుమారు రెండు లక్షల నష్టం వాటిల్లిందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఆదుకొని రైతుకు అండగా ఉండాలని ఆయన కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రాజు నాయక్, తావు సింగ్, పుల్యా నాయక్, నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

లెక్చరర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శిగా శేఖర్



బర్కని శేఖర్

షాద్‌నగర్: తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా షాద్‌నగర్‌కు చెందిన బర్కని శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం షాబాద్ మండలం నాగర్‌గూడ గ్రామంలోని అక్షర టాలెంట్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కత్తి వెంకటస్వామి హాజరయ్యారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా షాద్‌నగర్‌కు చెందిన అధ్యాపకుడు బర్కని శేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. అనంతరం కత్తి వెంకటస్వామి శేఖర్‌కు నియామక పత్రం అందజేశారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి



పనులు ప్రారంభిస్తున్న అవినాశ్‌రెడ్డి

షాబాద్: మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో రూ.5లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ కావలి మల్లేశ్‌తో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించి అన్ని రంగాల్లో గ్రామలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగిడి భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సరి'కొత్త' ఆశలతో..

- కొత్త సంవత్సరానికి స్వాగతం
- బలహీనతలను తగ్గించుకుంటూ
- బలాన్ని పెంచుకుంటూ..
- కోటి ఆశలతో 2024లోకి..



షాబాద్: కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగిడుతున్నాం. అందరి ఆకాంక్షలు కొత్త, కొత్త ప్రయత్నాలు, విద్యా, ఉద్యోగ, వ్యాపారం తదితర వృత్తుల్లో రాణించాలని ముందుకు సాగుతున్నారు. ఒకరిపై మరొకరికి ప్రేమ, ఆప్యాయాలు పెరిగి జీవితం ఆనందదాయకంగా సాగిపోవాలి. అన్నం పెట్టే రైతుకు ఎలాంటి ఆపదలు రాకుండా, నిత్యావసర సరుకుల ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలి. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి. పాత సంవత్సరం ముగుస్తుంది. కొత్త సంవత్సరం మొదలవుతుంది. కొందరికి చేదు, మరి కొందరికి తీపీ జ్ఞాపకాలను మిగులుస్తుంది. 2023కు బై..చెప్పడం, 2024కు ఎన్నో ఆశలతో స్వాగతం చెబుతాం. ఈ ఏడు అంతా శుభం జరగాలని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరుకోనివారుండరు. తమలోని బలాలు పెంచుకుంటూ, బలహీనతలను తగ్గించుకుంటూ కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల వారిని 'సాక్షి' పలకరించింది. వారి ఆశలు ఆకాంక్షలు ఇలా ఉన్నాయి.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి



కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి మార్గాలు చూపాలి. ఆత్మస్థైర్యమే విజయానికి తొలిమెట్టు. ఆ దిశగా యువత ముందుకు వెళ్లాలి. నేనేమి సాధించలేను అన్న భావన ఉండొద్దు. అధైర్యాన్ని వీడి లక్ష్యం దిశగా వెళితే విజయం దరి చేరడం తథ్యం.

–పెద్దజంగని రాఘవేందర్, హైతాబాద్

నూతనోత్తేజం వెల్లి విరియాలి



కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరిలో నూతనోత్తేజం వెల్లివిరియాలి. కష్టపడి పని చేస్తూ వ్యక్తి శ్రేయస్సుతో పాటు సమాజ శ్రేయస్సుకు పాటు పడాలి. గత చేదు అనుభవాలను వదిలి కొత్త ఒరవడితో ముందుకు సాగాలి. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తా.

–గండిగ భూపాల్‌రెడ్డి, హైతాబాద్

స్నేహం, ప్రేమ పెంపొందించాలి



నిత్యం పగలు, ప్రతీకారాలతో రగిలే సంస్కృతికి స్వస్తి పలకాలి. స్నేహం, ప్రేమ, శాంతియుత వాతావరణంలో మసలుకోవాలి. కన్న కలలన్నీ నిజమయ్యేవిధంగా ముందుకు సాగాలి.

– మహేందర్, మాచన్‌పల్లి

వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలి

కొత్త సంవత్సరంలో ఉద్యోగుల జీవితాలు ఆనందమయంగా ఉండాలి. సుస్థిర పాలన దిశగా ప్రభుత్వం నడుచుకోవాలి. ప్రభుత్వం పటిష్ఠ పాలన నిర్వహిస్తే ఉద్యోగులకు సంబంధించి జీవోల్లో ఎలాంటి మార్పులు ఉండవు. గతేడాదిలో జరిగిన విజయాలు, అపజయాలను విశ్లేషించుకొని ఉద్యోగులు వృత్తి ధర్మాన్ని ఖచ్చితంగా నిర్వర్తించాలి.

–కుమ్మరి చెన్నయ్య, ఎంపీటీసీ ముద్దెంగూడ

స్వాగతం పలికేందుకు సన్నద్ధం



కేక్‌లు తయారు చేసిన దుకాణదారుడు

చేవెళ్ల: కొత్త సంవత్సరం 2024కు స్వాగతం పలికేందుకు మండలంలో ప్రజలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మండల కేంద్రంలోని బేకరిలలో కేక్‌లు సిద్ధం చేసి ఉంచారు. ప్రజలు డిసెంబర్ 31ని సంబరంగా జరుపుకుంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు సన్నద్ధమయ్యారు. ఆదివారం సెలవు రోజు కావడంతో మండల కేంద్రంలో సందడి వాతావరణం నెలకొంది. విందులు వినోదాలు చేసుకునేందుకు ప్రజలు సిద్ధంమయ్యారు. అందుకు తగ్గట్లు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. చిన్న, పెద్దలతో నియోజకవర్గంలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మటన్, చికెన్ దుకాణాలు సైతం రాత్రి వరకు తెరిచి ఉంచారు. యువకులు నూతన సంవత్సర వేడుకలను జరుపుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. కొందరు రిసార్టుల్లో, ఫామ్‌హౌస్‌ల్లో జరుపుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నారు.

కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించిన నాయకులు



షాద్‌నగర్: మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

కొత్తూరు: కాంగ్రెస్ ఎప్పటికీ ప్రజల ప్రభుత్వమని సమస్యల సాధనకు ప్రభుత్వంతో కొట్లాడి పరిష్కరించుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో ఆదివారం ఎల్లారం శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు గ్రామంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపచేస్తామన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు, వారి అనుచరులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందినట్లు ఆయన విమర్శించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో రైతులు అసైన్డ్ భూములను విక్రయించొద్దన్నారు. సిద్ధాపూర్‌లో గతంలో ప్రభుత్వం సేకరించిన ప్రభుత్వ భూముల వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, శివశంకర్‌గౌడ్, ప్రభాకర్‌ముదిరాజ్, నర్సింహ్మారెడ్డి, శేఖర్‌రెడ్డి, జంగయ్య, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్: శ్రీరామ నామ జపం పఠిస్తే అన్ని బాధలు దూరం అవుతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జన సంపర్క అభియాన్ చేపట్టింది. ఈ సందర్భంగా అయోధ్యలో శ్రీరామ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం షాద్‌నగర్ పట్టణానికి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, వీహెచ్‌పీ నేత బండారి రమేశ్, శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్యలు నెత్తిపై అక్షింతలు పెట్టుకొని దేవాలయాలకు, ఇంటింటికీ తిరిగి పంచి పెట్టారు. అనంతరం పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముడి దేవాలయం నిర్మించడం ఎంతో గొప్ప విషయమన్నారు. శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. అందరు శ్రీరాముడి ఆలోచనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. న్యాయం, ధర్మం, సత్యాన్ని కాపాడిన శ్రీరామచంద్రుడు అందరికీ ఆదర్శ ప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో కొంకళ్ల చెన్నయ్య, పటోళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, పాతపల్లి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల: రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని చేవెళ్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ఉదయం మంత్రి ఇంటికి వెళ్లి పూల బొకేలు, పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు రోడ్ల అభివృద్ధి గురించి, హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిని పూర్తి చేయించాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి డీసీసీ నాయకుడు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, టీకుపల్లి శ్రీనివాస్, బి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిగి ఎమ్మెల్యేతో..

చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

చందిప్ప పీర్లగుట్ట సమస్యను పరిష్కరిస్తాం

చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి భీంభరత్



పీర్ల గుట్టను పరిశీలిస్తున్న భీంభరత్

శంకర్‌పల్లి: చందిప్ప పీర్లగుట్ట భూమి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని చేవెళ్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి పామేన భీంభరత్ అన్నారు. ఆదివారం చందిప్ప పీర్లగుట్టను గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. చందిప్ప పీర్లగుట్ట భూమి సుమారు 8నుంచి 30ఎకరాలు ఉండగా అందులో గ్రామానికి చెందిన బుచ్చయ్యకు ఎకరం భూమిని అసైంట్ పట్టాగా ఇచ్చిన విషయాన్ని గ్రామస్తులు భీంభరత్ దృష్టికి తెచ్చారు. మిగితా 7నుంచి 30ఎకరాల భూమి గ్రామస్తుల పరిధిలో ఉన్నట్లు భీంభరత్‌కు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా గుట్టకు కొద్ది మంది రియల్ వ్యాపారులు ఇనాం దారులమనే ముసుగులో కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. పీర్ల గుట్ట వ్యవహారంలో శంకర్‌పల్లి మండలంలోని బీఆర్ఎస్‌కి చెందిన మండల స్థాయి నాయకుడు వెనుకుండి నడిపిస్తున్నారని, అతనికి తగిన గుణ పాఠం చెబుతామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భీంభరత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ఉదయమోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, సర్పంచ్ స్వప్నమోహన్, మాజీ సర్పంచ్ రాంచంద్రారెడ్డి, మైసయ్య, సదానందం గౌడ్, దేవేందర్‌రెడ్డి, శేరి అనంత్‌రెడ్డి, పాల్గొన్నారు.

చౌదరిగూడ ఆర్య సమాజం నూతన కమిటీ



మాట్లాడుతున్న సుధాకర్ రావు

కొందుర్గు: చౌదరిగూడ ఆర్య సమాజం నూతన కమిటీ ఏర్పాటయ్యింది. కమిటీ అధ్యక్షుడిగా మచ్చ సుధాకర్ రావు, గౌరవాధ్యక్షుడిగా నర్సింగ్ రావు, ఉప ప్రధాన్‌లుగా ఆకారపు నాగరాజు, బస్వరాజ్, రఘునందన్, శివరాజ్, ప్రధాన కార్యదర్శిగా కోనేరి శ్రీనివాసు, ఎన్నికయ్యారు. ఉప మంత్రులుగా బుగ్గయ్య, గౌరయ్య, చంద్రశేఖర్, కుమార్, కోశాధికారిగా చిన్నయ్య, పుస్తకాధ్యక్షుడిగా బుగ్గయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఆదివారం చౌదరిగూడ ఆర్య సమాజంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కమిటీ అధ్యక్షుడు సుధాకర్ రావు మాట్లాడుతూ ఆర్య సమాజం అభివృద్ధికి కృషిచేస్తామని, ఆర్య సమాజ స్థాపన కోసం అందరు సహకరించాలని ఆయన కోరారు.

ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

యాచారం: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఎస్ఐ శ్రీశైలం పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యాచారం మండలం చౌదర్‌పల్లిలో సీపీఎల్–2 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ఎస్ఐ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో చౌదర్‌పల్లి గ్రామం అంటేనే ఉద్యోగాల ఖిల్లాగా పేరొందిందని అన్నారు. గ్రామంలో మొదటి నుంచి ఎంతో మంది ప్రభుత్వ శాఖాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని గ్రామంలోని యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రాజేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింహ, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కసిరెడ్డికి సత్కారం



ఎమ్మెల్యే కసిరెడ్డిని సత్కరిస్తున్న జయరాం నాయక్

ఆమనగల్లు: కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి మండలాలకు చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కందుకూరు ఎంపీడీఓ వెంకట్రాములు, ఆమనగల్లు మండల పరిషత్ సూపరింటెండెంట్ రమేశ్‌నాయక్, ఆమనగల్లు మున్సిపల్ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు సోన జయరాం సత్కరించారు. నాయకులు బాబా, విజయ్‌రాథోడ్ తదితరులు ఉన్నారు.

పరామర్శ..

తలకొండపల్లి: మండల పరిధిలోని ఖానాపూర్ ఎంపీటీసీ సరిత గణేశ్‌గుప్త అత్త ఆదివారం హైదరాబాద్‌లోని శ్రీకర్ హాస్పిటల్‌లో మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆస్పత్రిలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహానికి నివాళులు అర్పించారు. నాయకులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, గోలి సురేందర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

రామ మందిర అక్షింతల ఊరేగింపు



అక్షింతల ఊరేగింపులో నాయకులు

తుర్కయంజాల్: శ్రీరాముడి దివ్య అక్షింతలు ప్రతి ఒక్కరికి అందేలా సహకరించాలని యంజాల్ మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి, బీజేపీ నేత కొంద్రు పురుషోత్తం అన్నారు. అయోధ్యలోని రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలకు ఆదివారం గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ప్రతి కాలనీ సంక్షేమ సంఘాల నుంచి ఇంటింటికి అక్షింతలను పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంశీధర్ రెడ్డి, బీజేపీ యువజన విభాగం నాయకులు కార్తీక్ గౌడ్, ప్రేమ్‌సాయి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: మండల కేంద్రంలో అనారోగ్యానికి గురైన పలువురిని ఆదివారం స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందించారు. మండల కేంద్రానికి చెందిన శ్రీను, చెన్నయ్య, కరుణాకర్ అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని, స్థానిక నాయకులతో కలిసి వారిని పరామర్శించారు. బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరి రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట వార్డు సభ్యులు మల్లయ్య, భిక్షపతి, రాంచంద్రయ్య, నాయకులు లాయక్‌అలీ, చెన్నయ్య, యాదయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.

విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం

ఎస్ఎఫ్ఐ



జెండా ఆవిష్కరించిన నాయకులు

మంచాల: ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మంచాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయం ఎదుట ఆ సంఘం జెండాను సభ్యులు ఆవిష్కరించారు. విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని సభ్యులు తెలిపారు. ఫీజు బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం జిల్లా నాయకుడు తరంగ్, మండల నాయకులు రాజేష్, దివాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

కొందుర్గు ఎస్ఐ కృష్ణయ్య



మాట్లాడుతున్న ఎస్ఐ కృష్ణయ్య

కొందుర్గు: ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కొందుర్గు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైన్‌షాపులను నిర్ణీత సమయంలో మూసివేయాలని సూచించారు. మైనర్లకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. అందరు తమకు సహకరించి సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి



విజేతలకు చెక్కు, ట్రోఫీ అందజేసిన అతిథులు

ఆమనగల్లు: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ఐక్యతా ఫౌండేషన్ ప్రోత్సాహం అందిస్తుందని నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డతండాలో వారంరోజులుగా నిర్వహిస్తున్న ఎంపీఎల్–3 క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, ఎస్ఐ బల్‌రాం హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి గెలుచుకున్న ఛత్రపతి శివాజీ టీంకు రూ.25వేలు నగదు, ట్రోఫీ, రెండవ బహుమతి గెలుచుకున్న వివేకానంద టీంకు రూ.15వేలు, ట్రోఫీని అందించారు. వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాపోటీల నిర్వహణకు, క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబర్‌సింగ్, ఉపసర్పంచ్ మల్లేశ్‌నాయక్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాములు, నాయకులు శ్రీరాములు, పరమేశ్, కిషన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

ఇబ్రహీంపట్నం రూరల్: క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ఎల్మినేడులో కొద్దిరోజులుగా నిర్వహిస్తున్న మంచిరెడ్డి విక్రంరెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా విజేతలకు ఎంపీపీ కృపేశ్, వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అందజేశారు. వారు మాట్లాడుతూ.. సెషన్–6 చాంపియన్స్‌లో రూ.30వేల బహుమతి అందజేశామని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్మినేడు ఉప సర్పంచ్ మార్త, వార్డు సభ్యులు, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.